DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 25-02-2026

## ఊరూరసంబురం.. అన్నలు ఇళ్లకురావడం..!!

- మావోయిస్టు అగ్రనేతలుఅడవి విని వదిలి లొంగిపోయి...
- ఎన్నో ఏండ్లుగా కనిపెంచిన కుటుంబాన్ని వదిలి..
- బందూకులు పట్టి అడవుల్లో పోరుబాట పట్టి...
- 30 ఏండ్లప్రస్థానం ముగిసి ఇళ్లముందటకొచ్చె....

6






## బ్రాహ్మణవాడి సర్వే నంబర్ 210లో

# రీ-సర్వే ప్రారంభం

- నాలా ఆక్రమణపై సాటిలైట్ సర్వే ఆదేశం
- హరి చందన కీలక నిర్ణయం
- రెవెన్యూ సర్వే లోపాలపై పూర్తి స్థాయి విచారణ
- డిడి9 వార్త వరుస కథనాల ప్రభావం
- శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు షాక్
- ఆక్రమణ నిర్మాణాలకు బ్రేక్ పడుతుందా?
- ముమ్మాటికీ ప్రభుత్వ భూమే అంటున్న విశ్లేషకులు
- సాటిలైట్ మ్యాపింగ్‌తో అసలు నిజాలు బయటపడనున్నాయా?
- నాలుగు రోజుల్లో నివేదిక అందజేస్తాం :డిప్యూటీ తహసీల్దార్

స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్:

2

### రూ.100 కోట్ల భూ కబ్జా ఆరోపణలపై కదిలిన అధికార యంత్రాంగం



100 కోట్ల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి ప్రశ్నించిన వారిని భయపెట్టింది,అవినీతి అధికారులను లొంగదీసుకుని, ప్రభుత్వ భూమిని కైంకర్యం చేసిన కేటుగాళ్లపై చర్యలకు ఎట్టకేలకు ప్రభుత్వ యంత్రాంగం శ్రీకారం చుట్టింది.గతంలో చేపట్టిన సర్వే లో పారదర్శకత లేదని,100 కోట్ల భూకబ్జా లెక్క తేల్చేందుకు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగారు.హైదరాబాద్ కలెక్టర్ హరి చందన ఆదేశాలతో సాటిలైట్ సర్వే జరుపుతున్నారు.దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి అనే చెప్పుకోవచ్చు.

## వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి




- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు
- పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు

5



7

## పోరుకన్నా ఊరుమిన్న...

- మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు
- 30 ఏళ్ల అజ్ఞాతం ముగింపు... జనజీవనంలోకి అడుగు
- రాష్ట్ర డీజీపీ ఎదుట నలుగురు అగ్రనేతలు సరెండర్

రైతులను నిండా ముంచిన

## అకాల వర్షం

వందల ఎకరాల్లో నేలకొరిగిన మొక్కజొన్న

- రైతులను దెబ్బతీస్తున్న అకాల వర్షం
- పంట నష్టంతో అప్పుల పాలు అవుతున్న రైతులు

11







## బ్రాహ్మణవాడి సర్వే నంబర్ 210లో

# రీ-సర్వే ప్రారంభం

### రూ.100 కోట్ల భూ కబ్జా ఆరోపణలపై కదిలిన అధికార యంత్రాంగం



**స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం**

**హైదరాబాద్:**

హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ రెవెన్యూ మండలం బేగంపేట శివారులోని బ్రాహ్మణ వాడి సర్వే నంబర్ 210 లో రెవెన్యూ స్కెచ్,రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండా జిహెచ్ఎంసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు మేలు చేసేందుకు అదనంగా 1027.61 స్క్వేర్ యార్డ్స్ కు అనుమతులు జారీ చేసారు,అంటే













పావు ఎకరం భూమి,సుమారు 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమికి లీగల్ అనుమతులు ఎలా జారీచేశారని ప్రశ్నకు సమాధానం రాబోతుందని తెలుస్తోంది.శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి అప్పగించారని వస్తున్న ఆరోపణల పై అధికార యంత్రాంగం కదిలింది. అదనంగా కేటాయించిన 1027.61 చదరపు గజాల భూమిని ఎక్కడ నుండి వచ్చిందో తేలబోతుంది అంతే కాదు నాలా కబ్జా ఆక్రమణ పై సైతం చర్యలు మొదల య్యాయి.అక్రమార్కులకు అధికారులు బుద్ది చెప్పబోతున్నారు. అంతే కాకుండా కూకట్ పల్లి నుండి ప్రవహించే నాలాని కూడా ఆక్రమించి రాజభోగాలు అనుభవిస్తూ ఎవరికి సందేహం రాకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతూ పోతూ గతంలో సర్వే నిర్వహించిన స్థానిక రెవెన్యూ సర్వే అధికారులు అక్రమార్కులకు బలం చేకూర్చేలా నివేదికను రూపొందించారు దీంతో లోపభూయిష్టంగా చేపట్టిన సర్వే ని పరిగణనలోకి తీసుకోకుండా డిడి9 వార్త వరుస కథనాలను దృష్టిలో ఉంచుకున్న ఉన్నతస్థాయి అధికారులు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన సాటిలైట్ సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు దీంతో సాటెలైట్ సర్వే ప్రారంభమైంది. అక్రమ నిర్మాణదారులకు కంటికి కునుకు లేకుండపోయిందని అనుచరులు వాపోతున్నారు పెద్ద షాకే తగిలింది.ప్రభుత్వ భూమి కబ్జా చేసి నాలా ఆక్రమించి సొంత స్థలం లాగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ పెద్దమనిషిగా చలామణి అవుతున్న అక్రమార్కుల పాపం పండబోతుంది. అందరినీ నమ్మించి ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకుని నిర్మాణాలు చేపడుతున్న శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి భారీ షాక్ తగిలింది.సాటెలైట్ సర్వే లో అక్రమార్కుల అంతా చూడబో తున్నట్లుగా తాజాగా చేపట్టిన శాటిలైట్ సర్వే ని బట్టి తెలుస్తుంది.

### నాలుగు రోజుల్లో నివేదిక అందజేస్తాం



ఖైరతాబాద్ డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, సాటిలైట్ ఆధారిత రీ-సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, మరో నాలుగు రోజుల్లో ప్రాథమిక నివేదికను అందజేస్తామని తెలిపారు.

**–డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహమ్మద్ అజహరుద్దీన్**












# ఖబడ్దార్ నాగజ్యోతి..

- **మాటలు అదుపులో పెట్టుకుని మాట్లాడు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి గురించి మంత్రి సీతక్క గారి గురించి మాట్లాడే స్థాయి నీది కాదుని కాంగ్రెస్ పార్టీ ములుగు మహిళా విభాగం మండల అధ్యక్షురాలు, కౌన్సిలర్ గుంటోజు పావని అన్నారు.

* 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు నువ్వు కనీసం ఒక్కసారి అయినా దేవాదుల ప్రాజెక్ట్ వద్దకు వెళ్ళావా..?

* మీ బాపు పక్క రాష్ట్రాలు తిరిగినపుడు నీకు ప్రజా ధనం గుర్తుకు రాలేదా..?

* 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు ఎందుకు అభివృద్ధి చేయలేదనీ ఆమె ప్రశ్నించారు.

* ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మంత్రి సీతక్క గురించి మాట్లాడే అర్హత నీకు లేదు..!

* రాష్ట్రానికి బిఆర్ఎస్ వల్ల ప్రయోజనం ఏమి లేకనే ఓడగొట్టి పక్కన పెట్టారు.

* మూడు నెలలకు ఒక్కసారి మీడియా ముందుకు వచ్చి చిల్లర మాటలు మాట్లాడడం నీకు కొత్త కాదు!

* ఎన్నికలు వచ్చినపుడు రెండు రోజులు అలా కనిపించి ప్రజల తీర్పు ముందే పసి



గట్టి మాయమైపోవడం ప్రతి ఎన్నికల్లో చూస్తూనే ఉన్నాం ..నువ్వు నిత్యం జనాల్లో ఉండే నాయకురాలివి

* మీరు చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు

* ఉన్నతమైన స్థానంలో ఉన్న వ్యక్తులను విమర్శిస్తే పబ్లిసిటీ వస్తుంది అనుకోవడం భ్రమ

* మీరు ఎన్ని వేషాలు వేసిన ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలకు మీ గురించి మీ పార్టీ గురించి అర్థమయ్యే అసెంబ్లీ ఎన్నికల నుండి ఇప్పటి వరకు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల వరకు వచ్చిన ఫలితాలే దానికి నిదర్శనం

* ములుగు జిల్లాలో మీరు చేయలేని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధికి సహకరించి కనీస గుర్తింపు తెచ్చుకోండి మీ పార్టీలోనైనా కనీస మద్దతు మీకు ఉంటుందనీ అన్నారు.

# భారత ప్రభుత్వాన్ని పాలించేది మోడీ కాదు

- **ట్రంప్ ఆర్గనైజేషన్ చేస్తున్నాడు**
- **ఎం సిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు**
- **గుండెబోయిన చంద్రయ్య**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
రాజస్థాన్ జోధ్పూర్ టౌన్ లో ఎం సి పి ఐయు పార్టీ ఆల్ ఇండియా కన్వెన్షన్ కామ్రేడ్ గోపి కిషన్ అధ్యక్షతన రెండో రోజుల సమావేశాలు జరిగినాయి. ఈ రోజు పార్టీ జాతీయ అంతర్జాతీయ పరిణామాల మీద కామ్రేడ్ ఓంకార్ అశోక్ కామ్రేడ్ బంగు ప్రవేశపెట్టిన రిపోర్టు మీద చర్చల్లో పాల్గొంటూ గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలిస్తున్నది మోడీ సర్కార్ కాదని అమెరికా సామ్రాజ్యవాది ట్రంపు అదుపు ఆజ్ఞలు తో ప్రభుత్వ నడుస్తుందని భారత ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడుతుందని ఉదాహరణకు అమెరికా భారత్ ట్రేడ్ డీల్ చూసిషుతుందని ఆందోళన వ్యక్తం చేసినారు. భారత వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసి విధానాలు మోడీ ఒప్పుకొని 140 కోట్ల జనాభా తరపున ట్రంప్ కు కృతజ్ఞతలు తెలపడం దుర్మార్గమైన చర్య అని స్వామినాథన్ కమిషన్ రిపోర్టు ఎమ్మెస్పీ ధర నిర్ణయిస్తామని రైతులను ధన వంతులను చేస్తానని పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పి కంటతడి పెట్టిన మోడీ

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి లొంగిపోయి న మోడీ**

ట్రంపు మనసు నిమ్మలం చేయాలని మోడీ అంటే నాకు మిత్రుడు అని ట్రంపు పదేపదే పత్రికల ముఖంగా గుర్తు చేసుకున్నాడని ఆయన కోరికను ఒప్పుకొని బహుమానంగా ట్రంపుకీ ఈ దేశాన్ని ఈ భూభాగాన్ని రైతుల నుండి వేరుచేసి బడా కంపెనీలకు ధారాధత్వం చేసే విధంగా ఈ డీల్ చేసుకున్నాడని ఈ డీల్ ద్వారా




దేశంలో పండిన మక్కజొన్న ఈ సీజన్లో కోట్లాది ఎకరాలలో పండిస్తున్న రైతులకు మేడ మీద కత్తి వేలాడుతుందని గిట్టుబాటు ధర అందాకా రైతులు వ్యవసాయాన్ని వదులుకునే విధంగా ఈ ఒప్పందం ఉన్నదని అమెరికా జెనెటిక్ మక్కజొన్న ప్రజలకు హానికరమైనది అటువంటి మొక్కజొన్నను భారతదేశానికి దిగుమతి చేసుకోవడం దేశానికి ఆర్థిక నష్టం ప్రజల ప్రాణాలకు పెంపుడు జంతువులకు హానికరమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దానితో పాటుగా నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తన ఫ్యుడల్ పెట్టుబడిదారీ ఆలోచన విధానంతో ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి బడా కంపెనీలైన గోద్రెజ్ ఎల్ అండ్ టి కంపెనీల అధిపతులకు కార్మికుని యొక్క శ్రమను దోచుకో విధంగా వారానికి 90 గంటలు పని చేయాలని కోరిన మీదట మోడీ సర్కార్ ఈ కోడులు తీసుకొచ్చి భారత కార్మిక వర్గాన్ని దోచుకునే విధంగా ఈ చట్టాలు ఫాసిస్టు మతోన్మాద బిజెపి మోడీ సర్కార్ ఈ దుశ్చర్యలకు పాల్పడ్డ దని జోధ్పూర్ ఆల్ ఇండియా కన్వెన్షన్ ఎం సిపిఐ యు పార్టీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తక్షణమే అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికుల హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మణుగూరులో అభివృద్ధికి మరో అడుగు – ₹60 లక్షల అంచనా వ్యయంతో సైడ్ డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శ్రీకారం..

**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోల్డ్ షాప్ లైన్ నుండి పల్లె దవాఖాన వరకు సుమారు ₹60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడనున్న సైడ్ డ్రైన్ పనులకు మంగళవారం నాడు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, కాలుష్యం తగ్గిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఈ డ్రైన్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాదరావు, డీఈ శ్రీనివాసరావు, ఏఈ కే. సత్య, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎలక్ట్రిషన్ రమేష్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, శివాలయం



చైర్మన్ కూచిపూడి బాబు,మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, ఎస్. గణేష్ రెడ్డి,పాతూరి వెంకన్న, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద నిషేదాజ్ఞలు

- **ఎస్పీ సంకీర్త్**

**భూపాలపల్లి ఫిబ్రవరి 24 ( డిడి 9 వార్త )**
ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ సంకీర్త్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాల్లో భూపాలపల్లి లో రెండు , కాటారం లో రెండు , చిట్యాలలో రెండు, మహాదేవపూర్ లో ఒకటి , తాడిచర్ల లో ఒకటి ఉన్నట్టు తెలిపారు. ఈ నెల ఇరవై అయిదు నుండి వచ్చే నెల పద్దెనిమిది వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం అన్నారు.పరీక్ష కేంద్రాల నుండి అయిదు వందల మీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ కేంద్రాలు ప్రతిరోజూ మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు.




# టీచర్స్ కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి

- **డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధికి హామీ ఇచ్చిన కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**
49వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ పక్కనే మురుగునీరు చెరువులను తలపించే విధంగా నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసనతో పాటు విపరీతమైన దోమల సమస్య ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే పరిష్కారం చూపాలని కార్పొరేటర్‌ను కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ స్పందిస్తూ, టీచర్స్ కాలనీ సమస్యను మేయర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాలనీలోని అంతర్గత రోడ్లను అభివృద్ధి చేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రభట్ల శంకర్, తుమ్మేటి అశోక్ రెడ్డితో పాటు కాలనీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భూపాలపల్లి పోలీసుల ప్రతిభ

**భూపాలపల్లి ఫిబ్రవరి 24 ( డిడి 9 వార్త )**

సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాల్గవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో భూపాలపల్లి జిల్లా పోలీస్ సిబ్బంది పలు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని నిలబెట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ విజేతలను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.బాస్కెట్ బాల్ విభాగంలో రెండు బ్రాంజ్ మెడల్స్ వెంకటేశ్వర్లు (సీఐ, మహాదేవపూర్) రమేజ్ హుస్సేన్ (PC 1232, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఆర్మ్ రెజ్లింగ్ విభాగం లో గోల్డ్ మెడల్.కాశీరాం, రిజర్వ్ ఇన్స్పెక్టర్, భూపాలపల్లి లకు వచ్చాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 24:**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అలాగే. డిపి ఓ ఆర్. చేతుల మీదుగా. డిపి చేతుల మీద.. బీసీ వెల్ఫేర్ సోషల్ డిపార్ట్మెంట్ పౌర సంబంధాల శాఖ .ఎడ్యుకేషన్ శాఖ .ఫారెస్ట్ డిపార్ట్మెంటు అలాగే జిల్లాలో ఉన్న వివిధ ఆఫీసులలో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ..... ఇలాగే ప్రజల గొత్తుకై ప్రజలకు రావలసిన హక్కులపై అలాగే రాజ్యాంగంలో అందాల్సిన పలాల పైన మీరు పోరాటం చేయాలి అందరికీ అందేలాగా చూడాలని వారు అన్నారు అలాగే తప్పకుండా చేస్తాం సార్ అంటూ జిల్లా అధ్యక్షులు ఏజ్జ రాజయ్య మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అలాగే వాళ్లకు రావలసిన హక్కుల పై ప్రజా గొంతులమై ప్రజల హక్కులకు ఎక్కడ ఉల్లంఘన జరిగిన అక్కడ ఎన్నిసార్పీ ఉంటుందని అలాగే ఎవరు తప్పు చేసినా అధికారుల దృష్టికి తీసుకుపోయి వారిపై చర్యలు తీసుకునేలాగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజం సాంబశివరావు. జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య.. ప్రధాన కార్యదర్శి. సందెల శ్రీనివాస్.. అధికార ప్రతినిధి. అడప బాపిరెడ్డి. ఉపాధ్యక్షులు. ఈ వెంకటస్వామి. సోషల్ మీడియా కన్వీనర్ పరకాల లక్ష్మీనారాయణ..సుల్తానాబాద్ మండల అధ్యక్షులు రమేష్ . డబ్బులు బాపిరెడ్డి నీవన్న. రామగుండం పట్టణ అధ్యక్షులు. నూనెటి రామకృష్ణ. ప్రదీపు హాయ్ మధు ఇంకా .ఎన్ హెచ్ ఆర్ సి.సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పెద్దపల్లి సర్కార్ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు.
- కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ.
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.



**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 25:**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో మంగళవారం రోజున పెద్దపల్లి మున్సిపల్,మండలానికి చెందిన 213 మంది లబ్ధిదారులకు ₹ 2,13,49,737 / కోట్ల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే బస్సు డిపో, బైపాస్ రోడ్డు,సర్కార్ దావఖాన తదితర అభివృద్ధి పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. తమ పాలనలో అవినీతికి తావు లేదని నీతివంతమైన పాలన ను అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందామని అందుకు ఇటీవల జరిగిన ఎన్నికలే నిదర్శనం అన్నారు మరియు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతులకు 2లక్షల వరకు రుణమాఫీచేసి, 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షలవరకు పెంచి ఉచిత వైద్యాన్ని అందిస్తు న్నామని గుర్తుచేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్ మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి.. తాసిల్దార్ రాజయ్య తోపాటు పలువురు కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలకు నో...సహజ రంగులతో హోలీకి పిలుపు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో 100% సహజ రంగుల వినియోగంపై అవగాహన కార్యక్రమం



**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 24:**

రాబోయే హోలీ పండుగను పురస్కరించుకొని 100 శాతం సహజ (నేచురల్) రంగుల వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాలేజ్ ఈకో క్లబ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మనో చైతన్య వికలాంగుల వృత్తి శిక్షణ, ఉపాధి కేంద్రం విద్యార్థులు, ఎడ్యుకేటర్ స్వర్ణలత, ఉపాధ్యాయురాలు మంజుల పాల్గొని ప్రకృతికి హాని కలగకుండా వివిధ రకాల పూలతో రంగులు తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థులు తయారు చేసిన దైనందిన జీవితంలో ఉపయోగపడే పలు వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ కళాశాల నుండి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జి. సుబ్బారావు, ఇతర అధ్యాపకులు డాక్టర్ జి. శారద, డాక్టర్ డి. కిరణ్మయి, పి. శ్రీదేవి, బి. తిరుపతి, డాక్టర్ జి. రామకృష్ణ, టిఎస్కేసి ఫుల్ టైం మెంటర్ ఉషారాణి, డాక్టర్ వి. నరేష్, ప్రత్యూష, సుమలత తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం..
- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం,అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.





**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో మంగళవారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రోడ్ & బిల్డింగ్స్ శాఖ, ITDA, ట్రైబల్ వెల్ఫేర్ (TS), పబ్లిక్ హెల్త్ శాఖ, తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీకి చెందిన అధికారులతో సమీక్ష చేపట్టారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు.ప్రస్తుతం పనులు ఎంత వరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, పెండింగ్‌లో ఉన్న పనులు ఏవి, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ అధికారి తమ పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిస్తూ, నిర్ణయించిన గడువు లోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని కఠినంగా ఆదేశించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సమీక్ష కొనసాగిందని తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన EEలు, DEలు మరియు AEలు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఉద్యోగుల హర్షం

- **ఉద్యోగ పెన్షనర్ లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
- **తెలిపిన పోలురాజు ములుగు టీఎన్జీవోస్ *యూనియన్ అధ్యక్షులు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మరియు సీతక్క మంత్రి వర్యులు, మంత్రివర్గము అందరికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు, తెలుపుతున్నామని టీఎన్జీవో అధ్యక్షులు ఉద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లు, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ గార్ల కృషి ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చుల ను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తూనే,

ఇంకా రాబోయే రోజుల్లో 51% ఫిట్మెంట్ తో 1.7.2023 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి ఏ ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎన్జీవో యూనియన్ ములుగు పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు.

ఇట్లు;
పోలు రాజు
అధ్యక్షులు
మేడి చైతన్య
కార్యదర్శి
భూక్య లాల్ నాయక్ రాష్ట్ర కేంద్ర సంఘం సభ్యులు,
ఉదయ్ కుమార్ రెడ్డి
అసోసియేట్ అధ్యక్షులు,
ఏ. కుమారస్వామి
కోశాధికారి, టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా.



# వార్డు సభ్యుల శిక్షణ ప్రారంభం

**మహాదేవపూర్ ఫిబ్రవరి 24 ( డిడి 9 వార్త )**
నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మహాదేవపూర్ లో శిక్షణ కార్యక్రమం ఎంపిడిఓ రవీంద్రనాథ్ మంగళవారం నాడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా హాజరైనారు . ఈ సందర్బంగా వార్డు సభ్యులకు పంచాయతీ నిధులు, సర్పంచుల అధికారాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రామారావు, మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనా భాను , మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రాణి బాయ్ , మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్, టి వో టి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఆయా పంచాయతీల వార్డు సభ్యులు హాజరైనారు. హాజరైనారు.

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి

## – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు



- **ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు**
- **ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి (SSC) పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షావ కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్‌మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు . మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి (SSC) పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు . సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాతోడ్,డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత,రవాణా శాఖ అధికారి,టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు విద్య దూరం – ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం

- **నిరుపేద విద్యార్థులకు విద్య హక్కు మాత్రమే కాకుండా, వారి జీవితాలను మార్చే శక్తి. ఆ హక్కు దూరం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది**

**పాలకుర్తి ఫిబ్రవరి 24(డిడి 9 వార్త)**
పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ఇప్పటి పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ వెల్ఫేర్ పాఠశాలలు, హాస్టళ్లలో ఉపాధ్యాయుల కొరత, సరైన మౌలిక వసతుల లేమి కారణంగా నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, సరిపడా టీచర్లు లేకపోవడంతో బోధన కార్యక్రమాలు సక్రమంగా సాగడం లేదని సమాచారం ఒకే ఉపాధ్యాయుడు పలు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైస్కూల్ విద్యార్థులు పరీక్షల ముందు పూర్తి సిలబస్ పూర్తి కాకపోతుందేమోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చదువుకునే గదులు సరిపోకపోవడం, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు లేకపోవడం, హాస్టళ్లలో పోషకాహారం లోపించడం వంటి సమస్యలు విద్యార్థుల భవిష్యతును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు, వసతి పథకాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి పేద విద్యార్థులే దేశ భవిష్యత్తు అనే నినాదం మాటల్లోనే మిగిలిపోకుండా, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణం భర్తీ చేయడం, పాఠశాలల మౌలిక వసతులను మెరుగుపరచడం, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, భద్రత కల్పించడం వంటి చర్యలు చేపట్టాలి ప్రభుత్వ అధికారులు ఎప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలి విద్యార్థిలకు అన్ని



వసతులను సక్రమంగా అందుతున్నాయా విద్యా బోధన సక్రమంగా జరుగుతుందా లేదా అన్నది ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి భవిష్యత్తును అందించగలరు

# ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్"

- విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు. పినపాక నియోజకవర్గంలో బుధవారం నుండి జరగనున్న ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయాలని విద్యార్థులకు సూచించారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాలేజీలకు మంచి పేరు తీసుకురావాలంటే కష్టపడి చదివినదాన్ని ధైర్యంగా రాయాలని అన్నారు. ఎగ్జామ్ హాల్‌లో ఎటువంటి కాపీలు తీసుకెళ్లకుండా నిజాయితీగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ.. వారికి విజయం చేకూరాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# నూతన సిసి రోడ్డు నిర్మాణం..

- పాల్గొన్న వెంకటాపురం ఉపసర్పంచ్..
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..

**ఫిబ్రవరి 24 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఎన్ఆర్ఇజిఎస్ నుండి మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోగల చర్చిపేటలోని సుందర్ రావు మాస్టర్ ఇంటి నుండి ఎస్కే షర్ఫుద్దీన్ ఇంటి వరకు నిర్మించే ఈ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కాంగ్రెస్ శ్రేణులు కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా సీనియర్ జిల్లా నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మట్టి, రోడ్లు అన్ని క్రమంగా సిమెంట్ రోడ్డు గా మారుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్ని, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సీతాదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టెం టాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో దుమ్మురేపిన నారాయణ విద్యార్థులు

- 99 పర్సెంటైల్‌కు పైగా మార్కులతో గోదావరిఖనికి గర్వకారణం.

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**


గోదావరిఖని లోని నారాయణ హైస్కూల్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షలో విశిష్ట ఫలితాలు సాధించి పాఠశాలకే కాకుండా గోదావరిఖని పట్టణానికి గౌరవాన్ని తీసుకొచ్చారు. ప్రతిభ, పట్టుదల, కృషికి నిదర్శనంగా విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్‌లు సాధించి అందరి ప్రశంసలు పొందారు.ఈ పరీక్షలో ఎం. అభిరామ్ రెడ్డి 99.38 పర్సెంటైల్, కె. ప్రాధిత్ 99.41 పర్సెంటైల్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే ఎం. సాత్విక్ 97.31 పర్సెంటైల్‌తో విశేష విజయాన్ని నమోదు చేశారు. విద్యార్థుల ఈ అద్భుత ఫలితాలు వారి కష్టపాటు, క్రమశిక్షణ, విద్యాపట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని ఏజీఎం చైతన్య రావు తెలిపారు.ఈ గొప్ప విజయంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. నాణ్యమైన బోధన, సరైన మార్గదర్శకత్వం, నిరంతర సహకారమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఏజీఎం చైతన్య రావు, ప్రిన్సిపల్ ఏ. రజిని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో






ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తూ, పెద్ద లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదవాలనే ప్రేరణనిస్తుందని వారు తెలిపారు.

# రామగుండం మున్సిపల్ 'నీటి' మాయాజాలం!!

- ఒకే కుళాయి.. రెండు బిల్లులు
- యజమాని మారినా రికార్డులు మారవు
- పాత, కొత్త యజమానులకు 'డబుల్' వసూళ్లు
- టెక్నికల్ లోపమా? అధికారుల నిర్లక్ష్యమా?
- ఫీల్డ్ వెరిఫికేషన్ సున్నా.. కార్యాలయంలోనే పన్నుల గణితం
- నీటి పన్ను పేరిట యజమానులకు మున్సిపల్ షాక్



| Sino | Receipt No | Date of Payment | Paid From | Paid To | Payment Mode | Amount Paid(₹ Rs) |
|---|---|---|---|---|---|---|
| 1 | MIDPTOP0298125101602706952 | 25/04/2025 | 2025-2026-1 | 2025-2026-2 | BD-NB | 612 |

ii) Property Tax Due as on - 24/02/2026

| Select | Tax Details | Demand Year | Tax Amount | Interest | Total | Payment Status |
|---|---|---|---|---|---|---|
| | Current Tax | 2025-2026-1 | 322 | 0 | 322 | Cleared |
| | Current Tax | 2025-2026-2 | 322 | 0 | 322 | Cleared |
| | | | | | Total(₹ Rs) 0 | |

**డిడి9వార్త /రామగుండం, ఫిబ్రవరి 24**

రామగుండం నగరపాలక సంస్థలో నీటి బిల్లుల వసూళ్ల వ్యవహారం ఒక విడ్డూరమైన ప్రహసనంగా మారి సామాన్య పౌరులను బెంబేలెత్తిస్తోంది. అధికారుల నిర్లక్ష్యంతో పాటుగా సాఫ్ట్‌వేర్ లోపాలు తోడవ్వడంతో పన్నుల పేరిట సాగుతున్న 'మాయాజాలం' సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతోంది. క్షేత్రస్థాయిలో వాస్తవాలను ఏమాత్రం పరిశీలించకుండా కేవలం ఏసీ గదుల్లో కూర్చుని కంప్యూటర్ రికార్డుల ఆధారంగా బిల్లులు రూపొందిస్తుండటంతో, ఒకే ఇంటికి ఇద్దరు వ్యక్తుల పేర్లపై వేర్వేరుగా బిల్లులు జారీ చేస్తూ అధికారులు వింత పోకడకు తెరలేపారు. దీనికి నిదర్శనంగా, ఒక ఇంటిని కొనుగోలు చేసిన నాగండ్ల రవి అనే కొత్త యజమానికి తన పేరుతో వచ్చిన బిల్లు చూసి ఊపిరి పీల్చుకునే లోపే, అదే ఇంటికి పాత యజమాని ఆచి నరసింహాచారి పేరుతో కూడా వేరొక బిల్లు రావడం చూసి ఆయన అవాక్కయ్యారు. ఆస్తి బదలాయింపు జరిగి పేరు మార్పిడి ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా పాత రికార్డులను తొలగించకుండా, పాత బకాయిలను కొత్త యజమాని ఖాతాలో కలపడమో లేక రెండింటినీ వేర్వేరుగా వసూలు చేయాలని చూడటమో అధికారుల చేతకానితనానికి అద్దం పడుతోంది. బాధితులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మొరపెట్టుకుంటే, అది కేవలం సాంకేతిక లోపమని బుకాయిస్తూ పన్ను చెల్లించాల్సిందేనని సిబ్బంది ఒత్తిడి తీసుకురావడం గమనార్హం. ఇంటి పన్నుతో పాటు నీటి పన్నును ఇలా 'డబుల్' వసూలు చేస్తూ ప్రజల నుంచి అక్రమంగా ధనం పిండుకుంటున్న ఈ తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, నగర కమిషనర్ తక్షణమే స్పందించి, రికార్డులను క్షుణ్ణంగా ప్రక్షాళన చేసి నరసింహాచారి, నాగండ్ల రవి వంటి బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో నగరపాలక సంస్థ కార్యాలయం ముందు భారీ స్థాయిలో నిరసనలు తప్పవని నగర ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 24(డిడి 9 వార్త)**


హైదరాబాద్‌లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో జరిగింది సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు "బాగున్నారా అక్క బాగున్నారా చెల్ల అంటూ ఆప్యాయంగా పలకరించారు. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు మరియు ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీకి లభించిన ప్రజాభిమానం, స్థానిక నాయకత్వం సమిష్టి కృషి ఫలితమే ఈ విజయమని సీఎం గారు పేర్కొన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి నాయకత్వం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి సమన్వయం ప్రశంసనీయమని అన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి నాయకుడికి, గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు, తన తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారు తెలిపారు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆశయాలు, నియోజకవర్గ అవసరాలపై కూడా చర్చించినట్లు సమాచారం. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం



అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు ఈ సమావేశం పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు

# పోరుకన్నా,,, ఊరుమిన్న!!

- మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు
- 30 ఏళ్ల అజ్ఞాతం ముగింపు... జనజీవనంలోకి అడుగు
- రాష్ట్ర డీజీపీ ఎదుట నలుగురు అగ్రనేతలు సరెండర్
- దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి, సొంజి బడేదామోదర్ లొంగుబాటు
- పోలీసుల లొంగుబాటు– పునరావాస విధానం ఫలితం
- అడవిలో పోరాటం కన్నా ఊరికి సేవ మంచిదని నిర్ణయం
- ఆపరేషన్ "కగార్" ప్రభావం
- లొంగిపోయిన నేతలకు పునరావాసం, ఆర్థిక సహాయం
- వైద్య సదుపాయాలు, భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ
- రాష్ట్రవ్యాప్తంగా కూంబింగ్ చర్యలు ముమ్మరం
- మారుతున్న కాలానికి అనుగుణంగా కీలక నిర్ణయం
- మావోయిజం నిర్మూలన దిశగా కీలక పరిణామం
- ఏటూరునాగారం ప్రాంతంలో సంచలన పరిణామం



**ఏటూరునాగారం క్రైమ్,మంగపేట ఫిబ్రవరి 24 (డీడీ9 వార్త):**

"పోరుకన్నా ఊరుమిన్న" అనే వినూత్న కార్యక్రమం ఫలితాలు ఇవ్వడం ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ ద్వారా చేపట్టిన లొంగుబాటు-పునరావాస విధానం క్రమంగా ప్రభావం చూపుతోంది. సుమారు మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలో కొనసాగుతున్న మావోయిస్టు అగ్రనేతలు నలుగురు రాష్ట్ర డీజీపీ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవ్ జీ అలియాస్ తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి, సొంజి బడేదామోదర్ అలియాస్ చొక్కారావు ఉన్నారు. అడవుల్లో ప్రాణాలు కోల్పోవడం కంటే మారుతున్న కాలానికి అనుగుణంగా జనజీవనంలో కలవడం మంచిదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇటీవలి రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల కూంబింగ్ చర్యలు పెరగడంతో పాటు లొంగుబాటు కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో అగ్రనేతలు ముందుకు వచ్చినట్లు సమాచారం. ఈ లొంగుబాటు రాష్ట్రంలో ఒక ముఖ్యమైన పరిణామంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సేవ చేయాలని వారు నిర్ణయించుకున్నట్లు అధికారులు తెలిపారు.

**అడవి వీడి వచ్చిన నేతలకు పునరావాసం**

లొంగిపోయిన అగ్రనేతలకు ప్రభుత్వం పునరావాస ప్యాకేజీ అందజేస్తుందని పోలీసులు తెలిపారు. వారికి ఆర్థిక సహాయం, వైద్య సదుపాయాలు, భద్రత కల్పించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రకటించిన రివార్డులను కూడా విధి ప్రకారం అందజేయనున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ "కగార్" నేపథ్యంలో అడవుల్లో భద్రతా దళాల చర్యలు ముమ్మరమయ్యాయి. 2026 మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్రనేతల లొంగుబాటు కీలక పరిణామంగా భావిస్తున్నారు.



## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 24 ( డిడి 9 వార్త )**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి శ్రీను బాబు జన్మదినంను ప్రత్యేకంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను సేవా దినోత్సవంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపట్టడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా శ్రీపాద చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్యాడ్స్ పెన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు విలాస్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుదు అక్బర్ ఖాన్ ,సర్పంచ్ హాషీనా భాను, నాయకులు రాణి బాయి , చల్ల తిరుపతి రెడ్డి , పల్లె రాజయ్య , ఆకుల రాజయ్య , మోతే నీలరాణి సాంబయ్య , వామన్ రావు గారు, లేతకారి రాజబాపు ,కోట సమ్మయ్య ,బుర్రి శివరాజ్, పోలు మొండయ్య, సుధాకర్ ,గుడాల శ్రీనివాస్ , దుద్దిల్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 24 (డిడి 9 వార్త )**

తెలంగాణ రాష్ట్రన్ని బాల్య వివాహరహితంగా తీర్చిదిద్దేందుకు సమాజం మొత్తం చేయి చేయి కలుపుకొని ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పిలుపునిచ్చారు. .... జనగామ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, స్కోప్ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాల్య వివాహ విముక్తి అవగాహన ప్రచార రథాన్ని హనుమకొండ, కనకదుర్గ కాలనీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రచార రథం గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలపై ప్రజలకు చైతన్యం కల్పించనుందని తెలియజేసారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ఇటువంటి వివాహాలను అడ్డుకోవడంలో కుటుంబాలు, యువత, స్థానిక నాయకులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే ఈ సామాజిక సమస్యకు చెక్ పెట్టగలమన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.






## సిలివేరు మల్లేశ్వరి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ

**బోనకల్,ఫిబ్రవరి24,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన సిలివేరు మల్లేశ్వరి మంగళవారం ఆనారోగ్యంతో అకాల మరణం చెందగా గ్రామ సర్పంచ్ కర్లకుంట సులోచన దావీదు మల్లేశ్వరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం దహన సంస్కారాలకు అందించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ ఓటర్ అయి ఉండి మరణించిన వారికి దహన సంస్కారాలు నిమిత్తం మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్ స్వంత నిధులతో ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.ఈ విదానం పట్ల గ్రామ పెద్దలు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగాధరి భూపతి రావు, వార్డు సభ్యులు కర్లకుంట నాగమణి, కర్లకుంట సాయమ్మ, చిలక శివ, గ్రామ పెద్దలు సయ్యద్ మదర్ సాహెబ్, బొమ్మనబోయిన చంద్రమోహన్, తోటకూర అనంతరాములు, చిలక యేసురత్నం, గంగాధరి కృష్ణ, షేక్ సైదులు, పంజి నరేష్, పంజి రమేష్, కోట హనుమంతరావు,
చిలక నాగరాజు, గంగాధరి రవిబాబు, బొట్టు సైదా, కోట శ్రీకాంత్ వర్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్త...

- బిఆర్ఎస్ కార్యకర్త నవీన్ ను పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు...

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 24(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం లోని గంగారం గ్రామానికి చెందిన అల్లూరి.నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బండి మీద నుండి పడి గాయపడ్డాడని తెలుసుకొని ఈ రోజు నవీన్ నివాసానికి వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అశ్వారావుపేట మండల నాయకులు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి ,మండల నాయకురాలు కాసాని.నాగశేష పద్మ,కాసాని.చంద్రమోహన్, జజ్జూరపు.శ్రీరామమూర్తి,వేదాంతపురం మాజీ సర్పంచ్ శివ శంకర ప్రసాద్,జీవన్ రావు,ఆరేపల్లి.గోవింద్,యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి.మోహన్,గంగాధర్, తగరం.హరి,బన్ను,ఉదయ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.





# రాఘవపట్నం,లో నేటి నుంచి సడలమ్మ (సమ్మక్క–సారలమ్మ) జాతర

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 24 (డిడి 9 వార్త)**

మండలంలోని రాఘవపట్నం గ్రామం భక్తి పరవశంతో కళకళలాడుతోంది. ఈ నెల 25,నుండి 27,వరకు కంతెం వంశానికి చెందిన పూజారి కంఠం సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ సడలమ్మ (సమ్మక్క -సారక్క) జాతరను ఘనంగా నిర్వహించేందుకు,సర్వత్రా ఏర్పాట్లు పూర్తి చేశారు.

జాతర నేపథ్యంలో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. దేవాలయ ప్రాంగణం రంగురంగుల తోరణాలతో అలంకరించగా, గ్రామ వీధులు భక్తుల రాకపోకలతో సందడిగా మారాయి. కోయ తెగ సంప్రదాయాల ప్రతిబింబంగా ప్రత్యేక పూజా విధానాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

**జాతర కార్యక్రమాల షెడ్యూల్ ఇలా ఉంది:**

బుధవారం ఉదయం గుడి మెలగడం కార్యక్రమం నిర్వహించనున్నారు. గురువారం ఉదయం వనం తేవడం జరగగా, సాయంత్రం 5 గంటలకు సమ్మక్క దేవతను ఆశీర్వదింపజేసే వేడుకలు ఉంటాయి. శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగనుంది. జాతరలో గ్రామ పెద్దలు, కంఠం వంశీయులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డోలు వాయిద్యాల నడుమ జానపద గీతాలు జాతర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా రాఘవపట్నం సర్పంచ్ కోరం రాం మోహన్ మాట్లాడుతూ, జాతరను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తల్లుల దీవెనలు పొందాలని కోరారు. ఆదిమ తెగల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పూర్వంలో అన్నారం గడి రాజ్యంలో కోయ రాజ్యాల పరిపాలనలో ఈ జాతర ఘనంగా నిర్వహించబడేదని, అదే వైభవాన్ని కొనసాగించేందుకు గ్రామస్తులు కృషి చేస్తున్నారని తెలిపారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా రాఘవపట్నం మరోసారి నిలుస్తోంది.

# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి






- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**
- **పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు**
- **పరీక్ష కేంద్రంలో సిబ్బంది,సిసి కెమెరాలు త్రాగునీరు ఏర్పాటు చేయాలి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి24):::**

10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్,విద్యుత్, రవాణా శాఖల అధికారులు,సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది, సిసి కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు,వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని,ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు.ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రాలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు.రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సజావుగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి చేపట్టవలసిన చర్యలు పై తగు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 200 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులుపరీక్షకుహాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులఆరోగ్యంపట్లప్రత్యేకదృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యా శాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు,పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక

- **గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డి.ఎస్ వెంకన్న**

**పాలకుర్తి ఫిబ్రవరి 24(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పడిన ఘటనపై రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో పాటు, విద్యా బోధన చేసేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో 23న సోమవారం విద్యార్థినీలు రోడ్డుపై బేటాయించడంతో రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్ వెంకన్న మాట్లాడుతూ పదవ తరగతితో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమన్వయంతో ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉండగా సమన్వయం కొరవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం, కాస్మోటిక్ చార్జీలు చెల్లించకపోవడం విద్యార్థినీలను ఆందోళన కలిగించిందని తెలిపారు. పాత, కొత్త బియ్యం తేడాతో భోజన తయారీలో జాప్యం జరిగిందని విచారణలో తేలింది అన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ తో పాటు వార్డెన్ ను, ఉపాధ్యాయులను సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు పునరావృతం కాకూడదని, సమస్యలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల సమయంలో ప్రిన్సిపాల్ హెడ్ క్వార్టర్ లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగలేదని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ తన ఛాంబర్ లో సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకుందని తెలిపారు. క్షుద్ర పూజల పేరుతో వస్తున్న అపోహాలను విద్యార్థినిలు తల్లితండ్రులు నమ్మకూడదని సూచించారు. ఉన్నతాధికారులకు సమర్పించే నివేదికలో వారి ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు






# ఇల్లంద్ క్లబ్‌లో బొగ్గు గనుల సర్వే అండ్ మూసివేత ప్రణాళికపై అవగాహన కార్యక్రమం

- **డీజీఎంఎస్ నిబంధనలు, గని భద్రత మరియు పర్యావరణ పరిరక్షణపై నిపుణుల సమీక్ష – సింగరేణి వీరమరణ ఉద్యోగులకు నివాళి.**

**డిడి9వార్త/రామగుండం, ఫిబ్రవరి 24.**

ఈరోజు స్థానిక ఇల్లంద్ క్లబ్‌లో బొగ్గు గనుల సర్వే మరియు గని మూసివేత ప్రణాళిక (Abandonment Mine Plan - AMP) పై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. గనుల భద్రత, పర్యావరణ పరిరక్షణ మరియు డి జి ఎం ఎస్ నిబంధనల అమలు అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి జీఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎన్. నాగేశ్వరరావు, డి ఎం ఎస్, హైదరాబాద్ రీజియన్II పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా టి.శ్రీనివాస శర్మ, హెడ్ సర్వేయర్, O/o డి జి ఎం స్, ఎస్ జి జెడ్ హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఎన్. రాఘవేంద్రరావు, జి ఏం (సర్వే), కార్పొరేట్ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సింగరేణిలో విధులు నిర్వహిస్తూ విలువైన ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల జ్ఞాపకార్థం ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బొగ్గు గనుల మైన్ సర్వేయింగ్ విధానాలు, అబాండన్‌మెంట్ మైన్ ప్లాన్ (ఏ ఎంపి ) అమలు, గనుల మూసివేతలో అనుసరించాల్సిన శాస్త్రీయ ప్రక్రియలు, భద్రతా ప్రమాణాలు మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. డిజి ఏంఎస్ నిబంధనల ప్రకారం గనుల సర్వే మరియు మూసివేత ప్రక్రియలను సమీక్షించారు. అలాగే, హాజరైన అధికారుల నుండి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి చర్చలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్, బెల్లంపల్లి రీజియన్, కొత్తగూడెం ఏరియాల సర్వే అధికారులు, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారులు, అన్ని గనుల ఏజెంట్లు, డిజియం సర్వే అధికారులు మరియు వివిధ ఏరియాల సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి : మాజీ జెడ్పిటీసి బానోతు కొండ

- **అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటల పరిశీలన**

**బోనకల్,ఫిబ్రవరి24,(డిడి9 వార్త):**

బోనకల్ మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న వేల ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగింది. మంగళవారం అఖిలపక్ష పార్టీ ల ఆధ్వర్యంలో బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు వెంకా దెబ్బతిన్న మొక్కజొన్న పంట పొలాన్ని పరిశీలించడం జరిగినది .ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బానోతు కొండా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందని, ఒక ఎకరానికి సుమారు 50 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు కంట కన్నీరు మిగిలిందని, అన్నారు.జరిగిన పంట నష్టం పై ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, ప్రతి ఎకరాకు



40,000 నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు,ఉప్పర శ్రీను, గడ్డి కొప్పుల పుల్లయ్య,బిజెపి నాయకులు గంగుల నాగయ్య,గుగులోతు నాగేశ్వరరావు,బీఆర్ఎస్ నాయకులు మరీదు శేషు, తెలుగుదేశం నాయకులు గంగుల శ్రీను, బాధిత రైతులు పాల్గొన్నారు.

# వృద్ధులను ఆదుకుందాం : డాక్టర్ కాప మురళీ కృష్ణ

- **వృద్ధులకు అన్నదాన కార్యక్రమం**

**వైరా, ఫిబ్రవరి 24(డిడి 9 వార్త ):**

మండలంలోని గొల్లపూడిలో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. లయన్ ఉండ్రు శ్యాంబాబు తండ్రి ఉండ్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ, వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని పిలుపునిచ్చారు. వృద్ధాశ్రమాలు ఉండటం సమాజానికి బాధాకరమైన విషయమని, అక్కడ నివసిస్తున్న వృద్ధుల ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి చేయూతనందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి, జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి, సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం వృద్ధులకు భోజనాలు వడ్డించి, వారి ఆశీస్సులు



# దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కలిసిన జూపల్లి రమేష్ బాబు, శశికళ దంపతులు...

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 24 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారితో ఈరోజు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు దంపతులు మంత్రి కొండా సురేఖ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలవ పుష్పగుచ్చంతో సత్కరించినారు. మంత్రిగారిని తమ గెలుపు కు సహకరించిన మంత్రి కొండా.సురేఖ గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలలో మంత్రి ప్రచారం చేసి మా గెలుపుకు దోహద పడినందుకు మీకు రుణం పడి ఉన్నామని చైర్మన్ దంపతులు తెలియజేశారు. మంత్రి కొండా సురేఖ జూపల్లి రమేష్ శశికళ దంపతులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అశ్వరావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోని నెంబర్ 1 చూడాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మీకు సహాయ సహకారాలు అందించడం తోపాటు అశ్వరావుపేట పట్టణాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను తెలంగాణ తొలి గడప అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సమస్యలు పరిష్కరించి ముందుకు నడవాలని మంత్రి కొండా సురేఖ చైర్మన్ దంపతులను దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి ఆదినారాయణ తో పాటు కొంతమంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయాం

- **నేలమట్టమైన మొక్కజొన్న పంట వద్ద రైతుల ఆవేదన**

**బోనకల్,ఫిబ్రవరి24,(డిడి9 వార్త):**

మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు రామపురం గ్రామానికి చెందిన రైతులను నిలువునా ముంచింది, రామాపురం గ్రామంలో మొక్కజొన్న పంట నేలవాలింది.గ్రామాల్లో ఈసారి అధిక మొత్తంలో సాగు చేసిన మొక్కజొన్న మరో నెలలో చేతికి రానున్న తరుణంలో అకాల వర్షం రైతులను పూర్తిగా నష్ట పరిచిందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, అసలే గతంలో తీవ్ర వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో మొక్కజొన్న పంట మంచి దిగుబడి సాధించి ఆ కష్టాలు తీరుస్తుందని ఇప్పటివరకు ఆనందపడ్డ రైతుల ఆశలు అడియాశలయ్యాయి, దిక్కుతోచనిస్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక

DD9 Vaartha

బుధవారం
25-02-2026



## ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన... ఉప సర్పంచ్..

- **విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచన.**

**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి జరగబోవు ఇంటర్ బోర్డు పరీక్షలకు సంబంధించిన పరీక్షా కేంద్రాన్ని సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కొలపిన్ని మానస మంగళవారం నాడు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని & విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సత్య ప్రకాష్ గారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు, ఉప సర్పంచులకు శిక్షణ తరగతులు ప్రారంభం...

**ఫిబ్రవరి 24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు మండల పరిధిలోని పాత్రాపురం రైతు వేదికలో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభించారు.మండల పరిషత్ అధికారి జమ్మిలాల్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 18 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, సిబ్బందిఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలు ముఖ్యంగా పారిశుధ్యం తాగినీరు వీధిలైట్లు ఇంకా గ్రామాల అభివృద్ధి పనులు గ్రామపంచాయతీల పాలకవర్గ సమన్వయంతో ఒక తాటిపై నిలిచి ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు వినియోగించి ఆయా గ్రామాల ప్రజల ఆదిరాభిమానలు పొందాలని ఎంపీడీవో జమ్మిలాల్ సూచించారు. 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు గ్రామపంచాయతీల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, అప్పటి గ్రామసభలు నిర్వహించి ఆమోదం పొందిన పనులు మాత్రమే 15వ ఆర్థిక నిధులతో పనులు చేపట్టి ఖర్చు చేయాలని సూచించారు. నిధులన్నీ ఖర్చు చేసిన తర్వాత 16వ ఆర్థిక ప్రణాళిక నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులను పెంపొందించేందుకు పంచాయితీ నియమ నిబంధనల ప్రకారం ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు చేయాలని ఆయన కోరారు. ఈ శిక్షణ తరగతులు మండలాల వారీగా వార్డు మెంబర్లకు ఉపసర్పంచులకు మండల స్థాయిలో నిర్వహిస్తుండగా, పంచాయతీ సర్పంచులకు తాడ్వాయిలో ఐదు రోజుల శిక్షణ తరగతులు కూడా ప్రారంభమయ్యాయని శిక్షణా తరగతులకు హాజరైన వారందరికీ భోజన వసతులు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.



# ఏటీఎం నగదు దొంగను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు

- **రూ.34.90 లక్షలు స్వాధీనం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి24):::**

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం .ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుండి రూ.56 లక్షల నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.278/2026గా U/s 306 BNS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.కాగా కేసుదర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరే అజిత్ కుమార్ @ శివ (34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ స్వస్థలం. ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడన్నారు. కొంతసేపు తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు.రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జ్‌లో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్‌లో పెట్టుకుని ఈనెల 13వ తేదీన అనంతపూర్‌కు వెళ్లాడు. అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు.సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈరోజు ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి ₹.34,90,000/నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు.నిందితుడిని రిమాండ్‌కుతరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం-2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు .ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించార.ఈ కేసును డీసీపీ సెరిలింగంపల్లి జోన్ సీ హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో,నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం,క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.



# బాధితులకు అనుకూలంగానే నష్టపరిహారం చెల్లిస్తాం

- **అసత్య ప్రచారాలను నమ్మవద్దు**
- **మధుపార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ బఫన్ జోన్లో ఉంది**
- **50 మీటర్ల వరకే భూ సేకరణ జరుపుతాం**
- **విలేఖరుల సమావేశంలో ఆర్డీవో వెంకట్ రెడ్డి వెల్లడి**



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 24 డిడి 9వార్త**

భూసేకరణ చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకు సాగుతుందని బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.మూసి పునర్జీవ భూ సేకరణ పై మంగళవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆర్డిఓ వెంకట్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు..

మూసి సుందరికరణలో భాగంగా రాజేంద్రనగర్, గండిపేట మండలంలో మూసి పరిహర ప్రాంతాల్లో భూసేకరణ చట్ట ప్రకారమే భూసేకరణ చేయడం జరుగుతుందని అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని బాధితులకు న్యాయం జరిగే విధంగానే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. గండిపేట మండలంలో కిస్మత్పూర్ 19 ఎకరాల 10 గుంటలు,దర్గా ఖలీజ్ ఖాన్ గ్రామాలలో 24 ఎకరాల 34 గుంటల భూసేకరణ చేయడానికి ప్రాథమిక నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని బండి కింద 500 మీటర్ లోపల ఉన్న స్థలంలో నిర్మాణాలకు అవకాశం లేదు కాబట్టి అలాంటి భూములను గుర్తించి నష్టపరిహారం చెల్లించి అట్టి భూములను ఇండ్లను తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా బండ్లగూడ జాగిర్, ఉప్పర్ పల్లి,హైదర్ గూడలో 42 ఏకరాలకు కూడా పాథమిక నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని మూసికి ఇరువైపులా 50 మీటర్ల వరకు భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేస్తామని అన్నారు. బండ్లగూడా జాగీర్, కిస్మత్ పూర్,హైదర్ గూడా,ఉప్పర్ పల్లి,మూసి పరివాహక ప్రాంతంలో మొత్తం 83 ఎకరాలు 10 గుంటల భూమిని స్వాధీనం చేసుకోబోతున్నామని రైతులు,భూ బాధితులకు సరైన పరిహారం అందిజేస్తామని హామిఇచ్చారు.

**మధుపార్క్ రిడ్జ్ ఆపార్ట్మెంట్ మూసి బఫన్ జోన్లో ఉంది**

మూసి సుందరికరణలో భాగంగా ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడంతో గత కొన్ని రోజులుగా మధుపార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విశయంపై ఆర్డిఓ వెంకట్ రెడ్డి స్పందించారు. మధుపార్క్ అపార్ట్మెంట్ ఆరు ఏకరాల విస్తీర్ణంలో ఉందని సుమారు రెండున్నర ఎకరాలు పూర్తిగా మూసి బఫర్ జోన్లోనే ఉందని గతంలో అనుమతులు పొంది నిర్మించినప్పటికీ, ప్రస్తుతం ప్రాజెక్టు నిబంధనల దృష్ట్యా దీనిని స్వాధీనం చేసుకోక తప్పదన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం బాధితులతో మాట్లాడిన తర్వాతనే వారికి అనుకూలంగానే నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన 60 రోజుల్లోపు ప్రభావిత ప్రాంతాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి చేస్తామని ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకుని నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మూసి తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు హకరించాలని ఆర్డివో విజ్ఞప్తి చేశారు.

# అడవిని అటవీశాఖ అధికారులే నాశనం చేసారు

- **ఇసుక కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు చెట్లను నేలమట్టం చేశారు**
- **28 న ఆదివాసీ సంఘాలతో ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడి**



**మణుగూరు. ఫిబ్రవరి 24 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు. అడవుల రక్షించాల్సిన అటవీశాఖ అధికారులే అడవిని భక్షిస్తున్నారని..ఇసుక ర్యాంపుల కోసం అడవిని నరికేస్తున్నారని తుడుం డెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి అన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అడవులు ఆదివాసీల జీవనాధారమని కాకుండా..ఆదివాసీల సంస్కృతి,ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. ఇసుక ర్యాంపుల కోసం నిబంధనలను తుంగలో తొక్కి వేలాది చెట్లను అక్రమంగా నరికిన ఘన చరిత్ర మణుగూరు ఫారెస్ట్ అధికారులదే అన్నారు.పేదవాళ్ళు కట్టెలు కొట్టుకున్నా..పశువులను అడవిలో మేపుకున్నా కూడా కేసులు పెట్టే ఫారెస్ట్ అధికారులు..ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడివిని నాశనం చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. అడవుల నాశనం వల్ల భవిష్యత్తు తరాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు.అటవీశాఖ అధికారుల అక్రమాలను ఎండగట్టేందుకు ఈ నెల 28 వ తేదీన మణుగూరు ఎఫ్ డి ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో అఖిల పక్ష సంఘాలు,ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మాట్లాడుతూ.. తప్పుడు నివేదికలతో ప్రభుత్వాన్ని,కోర్టులను మోసం చేసారని.. అవకాశం ఉంటే మణుగూరు ప్రజలను కూడా మోసం చేసి మణుగూరును కూడా ఆక్రమిస్తారా అని ప్రశ్నించారు.శనివారం జరగబోయే అటవీశాఖ కార్యాలయం ముట్టడికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంఘాలు ఐక్యంగా రావాలని పిలుపునిచ్చారు.అలాగే అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బడా బాబుల ఇసుక ర్యాంపుల కోసమే పచ్చని చెట్లను నరికి అక్కడ నివసించే అటవీ జంతువులకు నీడ లేకుండా చెల్లా చెదరయ్యే విధంగా వ్యవరించిన మణుగూరు అటవీ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు.ఈ నెల 28 న జరిగే మణుగూరు ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సరోజ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల , కన్నాపురం వసంత,దేరంగుల సుజాత , రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు



# ఊరూరసంబురం... అన్నలు ఇళ్లకురావడం..!!

- **మావోయిస్టు అగ్రనేతలుఅడవిని వదిలిలొంగిపోయె,,,**
- **ఎన్నో ఎండ్లుగా కనిపెంచిన కుటుంబాన్ని వదిలె,,**
- **బందూకులు పట్టె అడవుల్లో పోరుబాటపట్టె,,,**
- **30 ఏండ్లప్రస్తానం ముగిసె ఇళ్లముందటకొచ్చె,,,,**
- **కుటుంబసబ్యులు పట్టలేని ఆనందంలో మునిగె,,**
- **కాల్వపెల్లిలో అంబరాన్నంటిన సంబరాలు,,**
- **బడె బత్కవ్వ దామోదర్ తల్లికొడుకువస్తున్నట్లు తెలవగ ఆనందంతో పరవశించె ,,**
- **దేవ్ జి కుటుంబ సబ్యులు సైతం సంబరపడె,,**

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త పిబ్రవరి 24**

ఊరూర సంబరాలు,,,పట్టలేనంత ఆనందంలొ ఆ ఊరువాల్లు ఉన్నారు ,,పోలీసుల ఎదుటలొంగి పోయరనె విషయం టి వి చానల్లలొ వస్తుంది ఈవిషయం తెలవగానె దేవ్ జి కుటుంబం అన్నదమ్ములు వారిపిల్లలు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు 40 ఏండ్లకు మా అన్న ఇప్పుడు వస్తున్నడని తమ్ములు,,మా పెద్దనాన్నను చూడాలని ఉవ్విల్లూగుతు ఎదురుచూస్తున్నారు,,అదేవిధంగా రాష్టకార్యదర్సి బడేదామొదర్ అలియాస్ చొక్కారావు స్వగ్రామం అయిన ములుగుజిల్లా తాడ్వాయి మండలం కాల్వపెల్లిలొ తల్లిదత్కవ్వ కుకొడుకు హైద్రాబాద్ లొ లొంగిపోయడనె విషయాన్ని గ్రామస్తులు తెలిపారు మంచంపట్టిన ముసలమ్మ లేచికుర్చొని ఏడి నాకొడుకు దామెదర్ అని ఇంటివద్దకు వచ్చిన గ్రామస్తులను అడుగుతుంది, సంబరంలొ మునిగి తేలుతున్నారు కాల్వపెల్లినె కాకుండా తాడ్వాయి మండలం అంతాపట్టలెని ఆనందంతొ ఉన్నారు,ములుగుజిల్లాకు విప్లవాలగడ్డగా పేరుపొంది కాల్వపెల్లి రాష్టంలొనె పేరుగాంచింది జిల్లాలొ ఈవిషయం తెలవగానె ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు ఉద్యోగులు యువకులు దామోదర్






# రైతులను నిండా ముంచిన అకాల వర్షం

- **వందల ఎకరాల్లో నేలకొరిగిన మొక్కజొన్న**
- **రైతులను కోలుకోలేని దెబ్బతీస్తున్న అకాల వర్షం**
- **పంట నష్టంతో అప్పుల పాలు అవుతున్న రైతులు**
- **ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ఆవేదన**

**బోనకల్,ఫిబ్రవరి24,(డిడి9 వార్త):**

మండలంలో సోమవారం రాత్రి భారీ ఎత్తున వచ్చిన గాలిదుమారంతో కూడిన అకాల వర్షం రైతులను నిలువునా ముంచింది.మండల వ్యాప్తంగా సుమారు 34 సె.మీ వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది,తీవ్ర వర్షాభావంతో మామిడి,మొక్కజొన్న రైతులను కోలుకోకుండా చేసింది.చిరునోముల పెద్దబీరవల్లి రామాపురం,రావినూతల మిగతా గ్రామాల్లో వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. గ్రామాల్లో ఈసారి అధిక మొత్తంలో సాగు చేసిన మొక్కజొన్న మరో నెలలో చేతికి రానున్న తరుణంలో అకాల వర్షం రైతులను పూర్తిగా నష్ట పరిచింది,గత వానాకాలంలో తీవ్ర వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు అప్పుల పాలైన,కనీసం మొక్కజొన్న పంట మంచి దిగుబడి సాధించి ఆ కష్టాలు తీరుస్తుందని ఇప్పటివరకు ఆనందపడ్డ రైతుల ఆశలు అడియాశలయ్యాయి,రాత్రి విపరీతంగా కురిసిన భారీ వర్షానికి నష్టపోయి దిక్కుతోచనిస్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి: గోగుల నాగరాజు

వానాకాలంలో సుమారు మూడు ఎకరాలపైగా పత్తి సాగు చేయడం జరిగింది,పంట పోత పిందె కాయ దశలో ఉన్నప్పుడు తీవ్ర తుఫాను వర్షాభావంతో పత్తి పంట పూర్తిగా దెబ్బతీసిందని,కనీసం పెట్టుబడి కూడా దక్కలేదని అన్నారు,మళ్లీ గంపెడు ఆశతో మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని, ఇప్పటివరకు అంతా బాగుంది మంచి దిగుబడి వస్తుందని అనుకుంటున్న సమయంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అంట పూర్తిగా నేలమట్టం అయిందని వాపోయారు,ప్రస్తుతం పంట పాలు కంకి దశలో ఉందని పూర్తిగా నేలమట్ట మొదట కనీసం ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేవని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారుల ద్వారా నష్టపరిహారం అంచిన వేయించి ఎకరాకు 40 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

